మ్రింగగ జేతు వందరొక ♦ మారుగ జచ్చినదృష్టియేని నిన్
బొందని పాపముండదిక ♦ పుణ్యము నెట్లిడుదో ? జగత్ప్రభూ!

చ॥ సమరము రాని రీతి ♦ చక్కనిఫక్కినిజూడ నెందరో
తమతమబుద్ధి గప్పుచు ♦ దానికి విఘ్నము జేయుచున్న నిన్
సమముగ నాయమున్ నడపు ♦ సామివటంచెటు లాడనౌను ? నీ
సమమతిజూపి యిర్వ్యిడల ♦ శాంతినిగూర్చుమయా ! జగత్ప్రభూ !

(నవీనము)

——:(o):— —

## సభాపూజ్యత.

వద్దిపర్తి పద్మాకరరావు.

ఉదయం లేచినది మొదలు ఆలోచిస్తున్నాడు కోదండం తనమనస్సులోని అభిప్రాయం కొడుకుతో చెబుదామని. అప్పుడే భోజనంచేసి ముందు వాలో చాపవాల్చుకొని కూర్చున్నాడు. అబ్బాయి ! సత్యం! మాటరా ! అని జంకుతూ—జంకుతూ పిలిచాడు. తండ్రి నోటివెంట మాటరావడం తడవుగా దగ్గరకొచ్చి నిలబడ్డాడు సత్యం. సత్యాన్నిచూచి కోదండం బుర్రువంచాడు. కంటివెంట ఆనందబాష్పాలు ఎడతెరిపిలేకుండా వస్తున్నాయి—కోదండంగారి భార్యపోయి అప్పటికి ఒనెలరోజులు అయింది. భార్యని తలుచుకొని విచారిస్తున్నాడు అనుకున్నాడు సత్యం. ఏమండీ ! నాన్నగారు ! మీరు నాకు ధైర్యంచెప్పవలసినదానికిబదులు-మీరే విచారిస్తే యెలాగ ? అయినదానికి యేంచేస్తాం. మనకు రుణంలేదుఅన్నాడు కంట తడిపెట్టుకొని॥ కోదండం కొంచెంబుర్రఎత్తి కంటివెంటవచ్చే ప్రవాహాన్ని ఆపుచేశాడు. అబ్బాయీ ! నామనస్సులో ఒకకోర్కెవుందిరా ! అన్నాడు—ఈమాట వినడంతోనే సత్యం కొంచెం ఆలోచించాడు—నా సర్వవిధాల తోడ్పడి మీకోర్కె ఎటువంటిదిఅయినా నెరవేరుస్తాను చెప్పండి అన్నాడు—

కోదండం, కొడుకుకి తనమీదవుండే ప్రేమకు సంతోషించాడు. నాయనా ! నేను చాల పెద్దబతుకు బతికానురా. ఇంకముందు చచ్చేరోజుల్లో సభాపూజ్యత లేకుండాపోయిందని విచారిస్తున్నాను. ఏసభలోకి వెళ్ళినా మనని ముందు మూడు గౌరవం చెయ్యరు. దీనినిగురించే ఆలోచిస్తున్నాను. నువ్వు యెలాగ అయినా శ్రీరామచంద్రమూర్తిలా పితృవాక్యపరిపాలన చెయ్యాలి—నాకు సభాపూజ్యత కలుగజేసి—నాకు యీ చివరరోజులు ఆనందంగాపోయే మార్గానికి నువ్వు తంటాలుపడాలి— చెప్పండి. నన్ను యేమి చెయ్యమంటే అది చెయ్యడానికి సిద్ధంగావున్నాను అన్నాడుసత్యం. నాకు ఒకమంచిపిల్లనిచూచి పెళ్ళిచెయ్యాలిరా ! ఇప్పుడు అంతా రజస్వలానంతరవివాహాలు చేస్తున్నారు. అలాకాకుండా 10 పళ్ళలోపుపిల్లనిచూడు. యిదేనాకు నువ్వుచేసేది ఈకార్యం నువ్వుచేశావంటె నారుణం నీకు తీరిపోతుందిరా బాబు ! అన్నాడు—ఈముక్కలు

విని అరగంటసేపు ఆమోహములో పడ్డాడు సత్యం. ఎప్పుడు యేమికోరని తండ్రికోర్కి—లోకులువింటె తన్ని నిందిస్తారు—సంఘంఅంతా అల్లకల్లోలం అయిపోతుంది. సత్యానికి యేమి తోచలేదు. నిమ్మళంగా గొంతుక సవరించుకొన్నాడు. నాన్నగారూ! ప్రస్తుతంరోజులలో మీవంటివారు పెళ్ళిచేసుకుంటె అందులోను 10 యేళ్ళలోపుపిల్లని చేసుకుంటె లోకులు పరిహసిస్తారు. ఇంతకంటె యెక్కువ మీకునేను చెప్పవలసిన వాడినిగాను. పెళ్లిచేసుకొని కట్టుకున్నదాన్నియేం సుఖంపెడుతారు. మీరుయేంసుఖపడతారు? అన్నాడు. అదికాదురా! బాబూ! యేదో యింట్లోపడివుంటుంది. నీకు తల్లిలేనిలోటుతీరుతుంది. నాకు బ్రతికివున్నన్నాళ్లు సభాపూజ్యత గౌరవంతోను పోతాను. ఇప్పుడు నేనుపెళ్లి చేసుకుంటాననుకో—దానికిపది ఎకరాలభూమి రాసి యిచ్చేస్తాను. దానియావజ్జీవం నేనుపోయినా దానికి యేమిటిలోటులేదు. అన్నాడు. అది సుఖపడఅక్కరలేదు. మీకు షష్టిపూర్తి అయి మూడుసంవత్సరాలయింది. మీరు యిపుడు 10 ఏళ్ళపిల్లని పెళ్ళిచేసుకుంటె కాపరానికి రావడానికి 3, 4, ఏళ్లు అవుతుంది. అప్పటికి మీకు 66 67 ఏళ్లు వస్తాయి. ఆపిల్లయవ్వనంఅంతా అడవికికాశిన వెన్నెల అయిపోవలసినదేగాదు. అన్నాడు. బాబు! నాకు యిలాంటి సంగతులుచెప్పి విరక్తికలిగించకు. నేను చెప్పినట్టు చేస్తె నీకుపుణ్యంమే. నువ్వు త్యాగంచేసి సాహసిస్తె యేంతపనిఅయినా చేస్తావు. పూర్వం భీష్ముడేంచేశాడు! తండ్రిఅయిన శంతనుని కోర్కిప్రకారం మచ్ఛగంధిని తీసుకొనివచ్చి తండ్రికిపెళ్ళిచేసి తాను ఆజన్మబ్రహ్మచర్యం అవలంభించలేదు? రాములిండు పితృవాక్య పరిపాలనకోసం 14 సంవత్సరాలు అరణ్యవాసం చెయ్యలేదు. ఈమాత్రం నువ్వు చెయ్యలేకపోయిన తరువాత నువ్వునా కొడుకువుగావు. నాఆస్తిస్వార్జితం నాయిష్టంవచ్చినవాళ్ళకి యిచ్చేస్తాను. నాకు పెళ్లి యెందుకుఅవదో చూస్తాను. నాకొంపలోంచి నువ్వులేచిపోఅన్నాడు—యీమాటలువిని సత్యం ఒక్కమాటు భగవంతునిమీద భారంవేసి కట్టుగుడ్డలతో భార్యాపుత్రులతో వెళ్లిపోయాడు. తనకి అధోగతివచ్చినాసరే యిలాంటి ఘోరకృత్యం తనచేతులతో చెయ్యలేను అనుకున్నాడు. కోదండం అరుగుమీదకువచ్చి కొడుకు, కోడలు, మనుమలు వెళ్లిపోతూంటె ఒక్కమాటు చూచాడు. వారికితనకు ఋణం తీరిపోయింది అనుకున్నాడు. తన సభాపూజ్యంకంటె వీళ్ళుయెవ్వరు యెక్కువకాదు అనుకున్నాడు.

కోదండం బజారులోంచి వస్తున్నాడు. వస్తూంటె తాతగారు! తాతగారు! అని కేకవినబడింది వెనక్కితిరిగి చూచాడు. కాని యెవ్వరు కనబడలేదు. మళ్ళీవినబడింది. వెనక్కితిరిగి చూసేసరిక్కి ఒకపెద్దమనిషి కనబడ్డాడు. మీకోసమే ఆగండి అన్నాడు. ఆమనిషిని కోదండం యెప్పుడుచూడలేదు. ఎందుకు పిలుస్తున్నాడోకూడ తెలియదు. మీరుయెవరు? ఎందుకన్ను కేకవేశారు. అన్నాడు. మీకోసమే మీరేకాదు పెళ్లికోసం ప్రయత్నిస్తుంట అన్నాడు. అవును నేనే అని ధీమాగా బదులు చెప్పాడు. అయితే మీకుపిల్లలున్నారా? అన్నాడు. వున్నాడు ఒకవెధవవాడిని అవతలికి తగలేశానులెండి. నాఆస్తిఅంత నేనుముందు పెళ్ళిచేసుకోబోయె దానికి యిచ్చేస్తాను. అన్నాడు. అయితేమీకు వయస్సుయేమాత్రం వుంటుందండి అన్నాడు. [illegible]న్నిషష్టిపూర్తివుత్సవం అయింది. 1000 మందికి ఆరోజు

సభోజనాలు పెట్టాను. మీాకు యేంఅనుమానం అక్కరలేదు. నాది మంచిదారుఢ్యమైన శరీరం లెండీ మాతండ్రి 108 యేళ్లు బ్రతికాడు. మా తాత 120 యేళ్లు బ్రతికాడు. యింకను మేనత్త 109 యేళ్లు బ్రతికింది. నేనుకూడ ఒకటిరెండు సంవత్సరాలూ యిటోఅటో బ్రతుకుతాను. అది కాకపోయిన నేను యిప్పుడు తులం 40 రూపాయిలు ఖరీదైన వసంతకుసుమాకరం సేవిస్తున్నాను. దానికేంకాని మీాదగ్గర యెవరైనా అమ్మాయిలు వున్నారాయేంటిఅన్నాడు ఆతురతతో. అందుకేనండి మిమ్మల్ని అడగటం. మా స్నేహితుడి అప్పగారు వుందిలెండి. ఆవిడ పెళ్ళిచేసుకున్న ఏడాదిలోనే భర్తపోయాడు. పాపం సభాపూజ్యతంకోసం మళ్ళీపెళ్లిచేసుకుంది. ఆమెకు దుకూడా పోయాడు. ఇప్పటికి యింట్లోంచి యివతలికి రావడం లేదు. ఆపిల్లని మీాకుయిచ్చి వివాహం చేయిస్తాను. మీాయిద్దరికీ సరిపోతుంది. అన్నాడు.

అనేటప్పటికి తాచుపాముకువచ్చినంత కోపం వచ్చింది. నన్ను వేళాకోళం చేస్తున్నావా నను వెధముండని పెళ్ళి చేసుకొమ్మంటున్నావా ! దుర్మార్గుడా ! ఛీ ! పో ! అన్నాడు. అదికాదు కోపపడకండి తాతగారు. పోనీ మీారు యిప్పుడుసభాపూజ్యత కోసం మీారు పెళ్ళిచేసుకుంటారు. మీార పోయాక మీాభార్యకి సభాపూజ్యత వుండదుగదా ? అప్పుడు పోనీ ఆవిడమళ్లీ పెళ్లి చేసుకోవడానికి యిప్పుడుమీారు అంగీకరిస్తారా? మీాకు ఒకక్షణంలో పెళ్లిచేస్తాను. అన్నాడు.

మాట్లాడకుండా యింటికి వెళ్లిపోయాడు. తనుచెయ్యబోయెది చాలఅక్రమము అని అనుకున్నాడు. మనిషిలో కొంతమార్పు కనబడింది. సంఘంలో జరిగే యిటువంటి దురాచారాలు మాన్పాలిఅనుకున్నాడు. తనేముందు ఆదర్శప్రాయుడనై పోదాం అనుకున్నాడు. కొడుకుకోసం వూరంతా వెతికి తీసుకొనివచ్చాడు. నేనుచేసినది తప్పు సుమాఅని ఒక్కమాటు కొడుకుని ఆలింగనంచేసుకున్నాడు.

## రాజీ.

జి. నరసింహమూర్తి.

నాకు రాజేశ్వరికి చిన్నప్పట్నుంచి స్నేహం. మేమిద్దరం ఒకేఊళ్ళో వుండేవాళ్ళం. బొమ్మల పెళ్లిలో మొగుడుపెళ్లాం అనుకొనేవాళ్ళం. వయస్సు వచ్చేసరికి స్నేహం ప్రేమగా మారింది. నాకు 15 సంవత్సరాలు వచ్చేసరికి ఆమెకు 10 సంవత్సరాలు నిండాయి. ఆమె 4వ క్లాసు చదువుతూంటే నేను 3 ర్డు ఫారం చదివేవాణ్ని.

రాజీ (అని రాజేశ్వరి పెర్ నేమ్) పెళ్లికై ఆమెతండ్రి పార్వతీశంగా రు తిరిగితిరిగి ఒక సంబంధం కుదిర్చాడు. అప్పటికి రాజుకు 13 సంవత్సరాలు. ఆసంగతి నాకు తెలిసింది. ఇంక నామెను నా సహోదరి అనుకున్నాను. ఆమె నన్నుచూచి కంట నీరుపెట్టుకుంది. ఇంకరాజేశ్వరి నాదికాదు. ప్రపంచమంతా తేజోవిహీనంగా కనబడింది. చదువుచట్టు బండలయింది. ఒకప్రశ్నకు, ఇంకొక సమాధానం చెప్పేవాణ్ని. శరీరంలో గబర్ పాటు కలిగింది. హృదయం అల్లకల్లోలం అయింది. ఎప్పుడూ రాజీ జ్ఞాపకానికివచ్చేది. ప్రకృతి సౌందర్యం కళావిహీనంగా కనబడేది.

రాజీ వివాహానికి మమ్మందరినికూడా పిల్చా